వెదురుమూడిలో పంటకోత ప్రయోగం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వర పురం మండలం వెదురుమూడి గ్రామంలో పంటకోత ప్రయోగం మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వెదురుమూడి గ్రామంలో కనపర్తి రామకృష్ణ పొలంలో 5×5 మీటర్ల ప్రదేశంలో ఈ పంట కోత ప్రయోగం నిర్వహించారు. 27.150 కేజీలు అనగా ఒక ఎకరానికి 58 బస్తాలు దిగుబడి వచ్చింది. ఈ కార్యక్రమంలో గ్రామ విఆర్ఓ సాకా సత్యనారాయణ, విఎఎ మేకా చంద్రశేఖర్, రైతులు కనపర్తి రామకృష్ణ, మెర్ల రామకృష్ణ చౌదరి, మెర్ల వెంకట్రావు, మట్ట సాయిబాబు, రైతులు, రిలయన్స్ కంపెనీ తరపున అధికారులు, రెవెన్యూ విఆర్ఎస్, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన ఎంపీ గీత, ఎమ్మెల్యే ద్వారంపూడి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ నూతన కమిషనర్ డాక్టర్ మహేష్ రవిరాలను కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్, సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక స్మార్ట్ సిటీ కార్యాలయంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి నూతన కమిషనర్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాకినాడ నగర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఎంపీ, ఎమ్మెల్యేలు కమిషనర్‌తో చర్చించారు. ముఖ్యంగా పారిశుధ్యం, గృహ నిర్మాణంతో పాటు, పెండింగ్‌లో ఉన్న పనులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై కమిషనర్‌తో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కౌడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, వైఎస్ఆర్సిపి కాకినాడ నగర అధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రి పద్మశ్రీ, మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు నల్లబిల్లి సుజాత, రోకళ్ళ సత్యనారాయణ, కర్రి శైలజ, కంపర బాబి, వెలమల మల్లేశ్వరరావు, కొలగాని దుర్గాప్రసాద్, రాగిరెడ్డి బన్నీ, చెవ్వాకుల రాంబాబు, వరిపల్లి కృష్ణవేణి, బొర్రా రమణ, గోడి సత్యవతి, పేర్ల జోగారావు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసానికి విశేష ప్రాధాన్యత

విశాలాంధ్ర - అనపర్తి : ముస్లిం సోదరులు రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని రంజాన్ మాసానికి విశేష ప్రాధాన్యత ఉందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. స్థానిక ఐఎల్‌టిడి ప్రాంతంలోని మసీద్ వద్ద మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నాగూర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సత్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల అధ్యక్షులు సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు), పార్టీ పట్టణ అధ్యక్షులు, రంగంపేట మండల ఇన్‌చార్జి నల్లమిల్లి మురళి, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి (కెపీఆర్ సత్తిబాబు), జడ్పీటీసీ గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సత్తి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ, సర్పంచ్ వారా కుమారి, ఏజిపి, అనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెలగల లక్ష్మి నారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కర్రి ధర్మారెడ్డి (దొరబాబు) తదితరులు పాల్గొన్నారు.

మేము విన్నాము మేము ఉన్నాం అన్న బలభద్రపురం గ్రామ పంచాయతీ

విశాలాంధ్ర - బిక్కవోలు : బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో గ్రామ పంచాయతీ వారి స్పందనకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే ప్రస్తుతం సూర్యభగవానుడు ప్రతాపానికి ప్రజలు తట్టుకోలేక పోతున్నారు. మే నెలలో వచ్చే ఎండ తీవ్రత ముందుగానే మార్చి నుండి ఎక్కువ అవ్వడంతో అటు ప్రజలు, స్కూల్ విద్యార్థులు, ప్రయాణికులు, బాటసారులు రైతులు ఇలా ప్రతీ ఒక్కరూ ఇబ్బంది పడుతున్నారు. బయటకు రావాలి అంటే భయపడుతున్నారు. కానీ రాక తప్పదు. కొంతమంది గ్రామ ప్రజలు, బస్టాండ్‌లో దాహం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేస్తే మంచిది అని బలభద్రపురం సమస్యలు సమాచారం సామాజిక మాధ్యమాలలో చెప్పడంతో అది విని మేము విన్నాం మేము ఉన్నాం అంటూ గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు త్వరలోనే పంచాయతీ నుండి చలివేంద్రం ఏర్పాటు చేస్తాం అని మాట ఇవ్వడం నాలుగు రోజులులో, బిక్కవోలు మండలం వ్యవసాయసలహా, మండల చైర్మన్ గ్రామ ఉప సర్పంచ్ నల్లమిల్లి వెంకటరెడ్డి సర్పంచ్ బుంగ రామారావుతో చర్చించి బలభద్రపురం బస్టాండ్ వద్ద గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు గ్రామ సర్పంచ్ బుంగ రామారావు చలివేంద్రం ప్రారంభించారు మరో రెండు చోట్ల ఏర్పాటు చేయనున్నట్టు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుంగరామారావ్, వాలంటీర్‌లు పంచాయతీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్

విశాలాంధ్ర - సీతానగరం : అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్ చేశారు. మండలంలో గత కొంత కాలంగా గుట్టు చప్పుడు కాకుండా సింగవరం, వాంగలపూడి, రామచంద్రాపురం గ్రామాల్లో రాత్రులు ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ల పై ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ వాదనలు నిజం చేస్తూ బుధవారం రాత్రి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఒక ట్రాక్టరును ఎస్ఐ శుభ శేఖర్ అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీని పై ఎస్ఐ శుభ శేఖర్ కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. అక్రమంగా ఇసుక రవాణా ఎవరు చేసిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

సంక్షేమ సారధి జగన్

విశాలాంధ్ర - పెదపూడి : పేదరికమే ప్రామాణికంగా తీసుకుని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. కరకుదురు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా 46 నెలలుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలో ఏ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వర్ణయుగ పాలన నడుస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసి, జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాలయ వెంకటలక్ష్మి, అనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, సర్పంచి వుంద్రు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీ సుధీర్‌ను కలిసిన బీజేపీ నేతలు

విశాలాంధ్ర - కాకినాడ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సురసారపు సుధీర్‌ను మర్యాదపూర్వకంగా శుక్రవారం ఆయన కార్యాలయంలో బీజేపీ నేతలు కలుసుకున్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యాళ్ల దొరబాబు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకటసుబ్బారావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దూరి రాజేష్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండేటి ఈశ్వర్ గౌడ్, యు మోర్చా పట్టణ అధ్యక్షుడు నందూరి శ్రీరామ్, బిజెపి అమలాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి అరిగెల తేజ వెంకటేష్, ఎన్‌బివైఎస్ ప్రెసిడెంట్ బొంతు శ్రీను పాల్గొన్నారు.

బీజేపీ, వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై

నేటి నుంచి సీపీఐ, సీపీఎం ప్రచారభేరి

వాల్ పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర - కాకినాడ : దేశంలో, రాష్ట్రంలో పరిపాలిస్తున్న బిజెపి, వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు ప్రచారభేరి నిర్వహించనున్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో ప్రచార భేరి పోస్టర్లను సిపిఐ, సిపిఎం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు, సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం. రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ గ్రూపు వారికే దారాదత్త చేయడానికి మోదీచూస్తున్నారని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ప్రభుత్వం, ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని, ప్రైవేటీకరణ, జీఎస్టీతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని ప్రజలలో ఎండగట్టాలని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా ప్రత్యేక హోదా ఇస్తామని, విభజన హామీలను అమలు చేస్తామని చెప్పినా ఇంతవరకు అమలు చేయలేదన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటు కరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, సిపిఎం సీనియర్ నాయకులు దువ్వ శేషుబాబ్జి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

14న పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ,లౌకిక వ్యవస్థను ప్రధాని మోడీ విచ్ఛిన్నం చేస్తున్నారని దీనిని కాపాడాలని కోరుతూ 14 జరిగే సిపిఐ, సిపిఎం పాదయాత్రను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు తాటిపాక మధు, టి అరుణ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14వ తేదీ ఉదయం 9:30 గంటలకు గోకవరం బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి అక్కడ నుండి పాదయాత్ర ప్రారంభం అవుతుందని, పశువుల వైద్యశాల దేవి చౌక్ మీదుగా అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ముగుస్తుందని తెలిపారు. ఈ పాదయాత్రకు దళితులు, మైనార్టీలు, బహుజనులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

డబుల్ ఎంట్రీ ఉన్న ఓటర్లను తొలగించాలి

విశాలాంధ్ర - కొత్తపేట : రెండు ఓట్లు కలిగి ఉన్న వారిని ఓటర్ల జాబితా నుండి వెంటనే తొలగించాలని కొత్తపేట అసెంబ్లీ టీడీపీ పోల్ కో ఆర్డినేటర్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి అన్నారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేస్తూ కొత్తపేట నియోజకవర్గంలో 2,48,993 మంది ఓటర్లు ఉండగా వారిలో మృతి చెందిన వారు, రెండు మూడు ఓట్లు కలిగిన వారు, వేరే ప్రాంతానికి వెళ్లి స్థిరపడిన వారి ఓట్లను అధికారులు తొలగించాల్సి ఉంది. తెలుగుదేశం పార్టీ ఆదిశగా బూత్‌లు వారి వివరాలను బిఎల్‌వోలకు అందిస్తుందని అన్నారు. 2022 డిసెంబర్ ముందు వరకు ఓటర్ల జాబితాలో 8,744 మంది చనిపోయిన వారి వివరాలను స్పందనలో జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో అందించారు. ఆ మేరకు నియోజకవర్గంలో ఎన్నికల అధికారులు కొన్ని గ్రామాలలో కొద్దిమేర మాత్రమే తొలగించారు. 2023 ఓటర్ల ముసాయిదా జాబితాలో అభ్యంతరాలను ఎన్నికల సంఘం స్వీకరిస్తుండటంతో తెలుగుదేశం పార్టీ బూత్‌ల వారీగా మృతి చెందిన వారు, డబుల్ ఎంట్రీలు, వేరే ప్రాంతాల్లో స్థిరపడిన వారి వివరాలను బిఎల్‌ఓకి అందిస్తోంది. గతంలో ఎన్నికల పుడు ప్రతిసారి లేని ఓట్లను అధికార పార్టీ దుర్వినియోగం చేస్తున్నది. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఓట్లు చేరికలు, తొలగింపులకు సంబంధించి అధికారుల దృష్టికి తీసుకొస్తుండగా అధికార వైసీపి నేతలు అడ్డంకులు కల్పిస్తున్నారు. కొందరు బిఎల్‌వోలపై ఒత్తిడి తెస్తున్నారన్నారు.

భాధ్యతగల రాజకీయ పార్టీగా ఓటరు ముసాయిదా జాబితా పై స్పందించాల్సిన వైసిపి ఆ పనిచేయకుండా తెలుగుదేశం పార్టీ పై బురద జల్లుతోంది. తమకు పట్టున్న గ్రామాల్లో ఓట్లు తొలగిస్తున్నారు అంటూ దుష్ప్రచారం చేస్తున్నది. కొత్తపేట నియోజక వర్గంలో ఓటర్ల జాబితాలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవారిని కొనసాగించి ఎన్నికల్లో లబ్ధి పొందడానికి అధికార పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు. మృతి చెందిన వారిని రేషన్ కార్డ్ నుండి తొలగిస్తున్నప్పుడు, ఓటర్ జాబితా నుండి ఎందుకు తొలగించలేకపోతున్నారని ప్రశ్నించారు. తొలగించడానికి అభ్యంతరం ఏమిటో అధికారులే సమాధానం చెప్పాల్సి ఉంది. ఎన్నికల ప్రక్రియలో ఉన్న అధికారులు నిష్పక్షపాతంగా ఓటరు జాబితాని రూపొందించాలని పలువురు కోరుతున్నారు.

అభివృద్ధి ప్రతిపక్షాలకు కనబడడం లేదా?

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రతిపక్షాలకు కనబడడం లేదా? అని కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ప్రశ్నించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో ఒక కోటి పదకొండు లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రం భవనాల ప్రారంభోత్సవం, ఒక కోటీ నలభై ఆరు లక్షల వ్యయంతో ఇంటి ఇంటికి కుళాయి కనెక్షన్ల పనులకు శంకుస్థాపన సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. రాజకీయానికి అతీతంగా మెర్లపాలెం గ్రామంలో ఒక కోటి ఇరవై లక్షల వ్యయంతో నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ, మండల పరిషత్ ద్వారా సుమారు అరవై ఎనిమిది లక్షల రూపాయల అభివృద్ధి పనులు వెరసి మొత్తం గ్రామంలో 4 కోట్ల 46 లక్షల వ్యయంతో చేసిన, చేస్తున్న అభివృద్ధి పనుల గురించి కానీ వివిధ సంక్షేమ పథకాల ద్వారా 3825 మంది లబ్ధిదారుల ఖాతాలకు డైరెక్ట్‌గా జమ చేసిన 13 కోట్ల 77 లక్షల రూపాయల గురించి కానీ ప్రతిపక్షాలు మాట్లాడకుండా కేవలం ధరలు పెరిగి పోతున్నాయంటూ గగ్గోలు పెట్టడం వారి ఖర్మ అంటూ ప్రతిపక్షాల తీరును తప్పుబట్టారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ కుండా అన్నపూర్ణ, జడ్పీటీసీ బోనం సాయిబాబా, ఎంపీడీఓ నాతి బుజ్జి, తహసీల్దార్ డీవీఎస్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

98 డీఎస్సీ నుండి కోట మండలానికి 9 పోస్టులు మంజూరు

విశాలాంధ్ర - సామర్లకోట : 98 డీఎస్సీ బ్యాచ్ నుండి సామర్లకోట మండలానికి 9 పోస్టులు మంజూరైనట్లు సామర్లకోట మండల విద్యాశాఖ అధికారి వై. శివరామకృష్ణయ్య ప్రకట నలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో 98 డిఎస్సి 285 మందికి పోస్టులు మంజూరు అయ్యాయని తెలిపారు. వాటిలో సామర్లకోట మండలానికి 9 పోస్టులకు డీఎస్సీ 98 ఎంపిక కాగా గురువారం నాటికి నలుగురు చేరినట్టు తెలిపారు. వేట్లపాలెం కాంప్లెక్స్ పరిధిలో నెంబర్ 3 పాఠశాలకు ఒకరు, నవర కాంప్లెక్స్ పరిధిలో గుంచాలా ఎలిమెంటరీ పాఠశాలకు, మాధవపట్నం కాంప్లెక్స్ నుండి జమున నగరం ఎలిమెంటరీ పాఠశాల ఒకరు, మేడపాడు కాంప్లెక్స్ నుండి మేడపాడు నెంబర్ టు పాఠశాల ఒకరు నియామక పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు.

పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-దేవరపల్లి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని దేవరపల్లి మండలం యాదవోలులో భారత రాజ్యాంగ పుస్తకాలను గోపాలపురం నియోజకవర్గం జనసేన నేత డి సువర్ణ రాజు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. గురువారం జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ అంగన్వాడీ కేంద్రాలు ఎంపీపీ స్కూలు కొన్ని విద్యాసంస్థలలో డి సువర్ణ రాజు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల అందరికీ అవగాహన కలిగించడానికి పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడి బాలకృష్ణ, మధు, మొగల్తూరు సత్తిపండు పిలక దొరబాబు, తాతబ్బాయి, శ్రీదేవి, పూలుమాటి నాని, గ్రామ అధ్యక్షులు అని శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనపై దృష్టిసారించాలి

-అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనా అమరావతి నుంచి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కృతికా శుక్లా..ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ (ఈఆర్ఓ) అధికారులతో కలిసి హాజరయ్యారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా రూపకల్పన ప్రక్రియ పురోగతిని ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు, సీఈవోకు వివరించారు. ఓటర్ల సవరణ జాబితా అభ్యంతరాలు పరిష్కారం, ఎలక్టోరల్ రోల్స్, బీఎల్ రిజిస్టర్, ఎన్నికల పిటిషన్ల పురోగతి, ఎపిక్ కార్డుల ముద్రణ, పంపిణీ, రాబోయే సాధారణ ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై ఎన్నికల సీఈవో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా రూపకల్పన నిరంతర ప్రక్రియని దీనిపై ఈఆర్ఓలు ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.మహేష్ కుమార్, జెడ్పీ సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ, డీఆర్వో కె శ్రీధర్ రెడ్డి, కెఎస్ఈజడ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, కుడా వీసీ సుబ్బారావు, కాకినాడ ఆర్డీవో బీవీ రమణ, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ పై వెనక్కు తగ్గిన కేంద్రం

ఇది కార్మికుల విజయం

విశాలాంధ్ర - కాకినాడ : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో సుదీర్ఘ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఈనాటికి వెనక్కు తగ్గిందని, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఢిల్లీలో నల్ల చట్టాల రద్దుకై రైతన్నలు చేసిన ఆందోళనలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగంగానే రైతులకు క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై ఈనాడు కేంద్ర ప్రభుత్వం మరో మారు వెనక్కు తగ్గిందని, ఇది కేవలం పోరాట ఫలితంగానే జరిగిందని, ఢిల్లీలో రైతులు, ఆంధ్రాలో కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగానే సాధించుకున్న ఘనతని ప్రసాద్ అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫాగ్గిన్ సింగ్ చెప్పడం స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ అంశంపై ప్రస్తుతానికి ముందుకు వెళ్లడం లేదని, ఈ ప్రైవేటీకరణ ముందు ఆర్ఎన్ఐఎల్‌ను బలోపేతం చేస్తామని, పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు ప్లాంట్ పనిచేసే ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఇది కేవలం కార్మిక సంఘాల పోరాట ఫలితం అని, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీల సభ్యులందరికీ తూర్పుగోదావరి జిల్లా ఏఐటీయూసీ ఇతర సంఘాల తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

కాలుష్య నియంత్రణపై మాక్‌డ్రిల్

విశాలాంధ్ర - కాకినాడ : భారతీయ తీరప్రాంత రక్షణ దళం తూర్పు రీజియన్ ఆధ్వర్యంలో కాకినాడ సముద్ర తీరంలో జరుగుతున్న రీజనల్ పొల్యూషన్ రెస్పాన్స్ ఎక్సర్‌సైజ్ (ఆర్‌పీరెక్స్-2023) రెండో రోజు కార్యక్రమం విజయవంతమైంది. తొలిరోజు బుధవారం ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఆధ్వర్యంలో సముద్రంలో కాలుష్య విపత్తు స్పందనపై మాక్ డ్రిల్ జరిగింది. ఒకవేళ ప్రమాదం కారణంగా ఆయిల్ ట్యాంకర్ నుంచి చమురు సముద్రంలోకి ఒలికిపోతే దాన్ని ప్రత్యేక సాంకేతికతతో ఒడిసిపట్టే విధానాన్ని ప్రదర్శించారు. రెండో రోజు గురువారం ఒడ్డుకు కొట్టుకొచ్చిన దాదాపు 100 టన్నుల చమురు తెట్టును శుభ్రం చేసే ప్రక్రియను ఎన్‌టీఆర్ బీచ్ వద్ద ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఇండియన్ కోస్ట్‌గార్డ్ కాకినాడ స్టేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కమాండెంట్ టీఆర్‌కేరావు మాట్లాడుతూ చమురు తెట్టును సముద్రపు జలాల నుంచి తొలగించి, జలాలు కలుషితం కాకుండా చేయడంలో కోస్ట్‌గార్డ్ యూనిట్లు, చమురు సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇతర భాగస్వామ్య సంస్థల శక్తిసామర్థ్యాలను పరీక్షించేందుకు ఈ ఎక్సర్‌సైజ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు చెన్నై నుంచి కోస్ట్‌గార్డ్ పొల్యూషన్ రెస్పాన్స్ టీమ్ వచ్చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో భాగస్వాములైన రెవెన్యూ, కాలుష్య నియంత్రణ, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో పాటు ఓఎన్‌జీసీ, వేదాంత, కేఎస్‌పీఎల్, రిలయన్స్ సంస్థలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కమాండెంట్ టీఆర్‌కే రావు తెలిపారు. కార్యక్రమంలో ఏపీపీసీబీ అధికారులు ఎస్‌కే శుభాన్, వి.చలం, 150 మంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నట్లు వెల్లడించారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు మండలం మార్కొండపాడు గ్రామ శివారు కుంకుడి మిల్లు గ్రామంలో గురువారం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార భద్రత కార్పొరేషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి తనిఖీ చేశారు. గడువు తీరిపోయిన పాత కందిపప్పు ఉండడం గుర్తించి అంగన్‌వాడీ టీచర్లకు మెమో జారీ చేశారు. ఈ సందర్భంగా విజయ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన ఆహార పదార్థాలు పెట్టకపోవడం, స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ అంగన్వాడి కేంద్రం తనిఖీ నిర్వహించామని గడువుతీరిన కందిపప్పు ఉండడంతో అంగన్వాడీ కార్యకర్తలకు మెమో జారీ చేసినట్లు తెలిపారు. .రేషన్ డీలర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఊన గట్ల గ్రామ శివారు ఎం ఎల్ ఎస్ పాయింటు తనిఖీ నిర్వహించి రికార్డులు పరిశీలించి అధికారులతో ప్రభుత్వ కాటాతో రేషన్ డీలర్లకు కచ్చితంగా తూకం వేసి ఇవ్వాలని ఆదేశించారు. సరియైన తూకం వేసి ఇవ్వకపోతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఏ ఎస్ ఓ పి భాస్కర్, రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - చాగల్లు : జిల్లా పంచాయతీ అధికారి టీ. జగదాంబ గురువారం చాగల్లు మండలం చిక్కాల గ్రామపంచాయతీ ఎస్ డబ్ల్యూ పి సి సందర్శించారు. పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాసిం కు సూచనలు జారీ చేశారు. గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం అమలు పరచాలని, శానిటేషన్ పూర్తిస్థాయిలో జరిగేలా చూడాలని వేసవి దృష్ట్యా త్రాగునీరు సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు . చిక్కాల గ్రామ సర్పంచ్ కొయ్య మణి, మండల విస్తరణ అధికారి జి. రాకేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చాగల్లులో కుక్కల స్వైర విహారం

విశాలాంధ్ర - చాగల్లు : గడిచిన కొన్ని రోజులుగా చాగల్లు గ్రామంలోని పలు ప్రాంతాలలో వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. ద్విచక్ర వాహనదారుల వెంబడి పడి వారిని బెంబేలెత్తిస్తున్నాయి. వేసవికాలం కావడంతో డిహైడ్రేషన్‌కు గురై కుక్కలు మరింత రెచ్చిపోతున్నాయి. తాజాగా చాగల్లు గ్రామానికి చెందిన జొన్నకూటి సత్యనారాయణ వెంకటకృష్ణ థియేటర్ వెనుక భాగాన తన సొంత భూమిలో నాటు కోళ్లను, గేదెలను పెంచుకుంటున్నారు. బుధవారం రాత్రి కంచెను దాటి కొన్ని వీధి కుక్కలు సుమారు 50 కోళ్లు, రెండు గేదె దూడల పై దాడి చేశాయి. గురువారం యథాతథంగా వెళ్ళిన రైతుకు అక్కడి బీతావహవరణంతో గుండె జారిపోయింది. కష్టపడి పెంచిన నాటు కోళ్లు విగత జీవులుగా పడి ఉండడం, రెండు గేదెలు, దూడలు తీవ్రంగా గాయపడి ఉండడం చూసి ఆయన మనోవ్యథ కు గురవుతున్నారు. ఇప్పటికైనా చాగల్లు గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వీధి కుక్కలను పట్టి అడవులలో వదలాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కొత్తపేట : కొత్తపేట మండలం పలివేల గ్రామం పూజరిపాలెంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఆదేశాలు మేరకు మండల ప్రజా పరిషత్ నిధులతో కొత్తగా రూ.5,80,000తో సిసి రోడ్డు మంజూరైంది. ఈ సిసి రోడ్డును గురువారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మార్గాన గంగాధర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గునీపే శ్యామల నాగరాజు, పోనుగుపాటి సత్యనారాయణ, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దేశ ప్రజలకు కాంగ్రెస్ వల్లే న్యాయం

విశాలాంధ్ర - కాకినాడ : కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు అన్ని మతాలకు సమన్యాయం జరుగుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగురు దుద్రాజు అన్నారు. కేంద్రంలోని బిజెపి ఆధ్వర్యంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్న అన్ని పరిశ్రమలు అమ్మేసి కార్పొరేట్లకు ఊడిగం చేసి దేశ సంపదను వారికి దోచుకునేందుకు సహకరిస్తుందన్నారు. బుధవారం కాకినాడ ధర్నా చౌక్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్షను నిర్వహించారు. ఈ దీక్షకు ముఖ్య అతిథిగా హాజరైన గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీకి దేశంలో విపరీతమైన ఆదరణ వస్తుందన్నారు. యువ నేత, ఎంపీ రాహుల్ గాంధీ జోడోయాత్ర చేపట్టి అన్ని వర్గాల ప్రజలు అన్ని ప్రాంతాల వారి మద్దతుతో సుమారు 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేశారని అది చూసిన బిజెపి వారికి వణుకు పుట్టడంతో కావాలనే అతనిని పార్లమెంట్లోకి రానివ్వకుండా సస్పెన్షన్ చేశారన్నారు. ఈ సత్యాగ్రహ దీక్షలో రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, నాయకులు వర్మ, కామన ప్రభాకరరావు, మల్లిపూడి శ్రీరామ చంద్రమూర్తి, ఆకుల వెంకటరమణ, ఓలేటి రాయ భాస్కరరావు, దాట్ల గాంధీ రాజు, పలువురు మద్దతు ప్రకటించారు.

మట్టి నమూనాల సేకరణ పై శిక్షణ

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల, గ్రామ వ్యవసాయ శాఖ అధికారులకు 'మట్టి పరీక్ష - శిక్షణా వారం" కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి-భూసార పరిరక్షణ, మట్టి నమూనాల సేకరణ పై గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జ్యోతిర్మయి, జిల్లా వనరుల శాఖ వ్యవసాయ అధికారి మనోహర్, రాజోలు వ్యవసాయ సంచాలకులు రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులకు భూసార పరిరక్షణ - ఆవశ్యకత, భూసార పరీక్ష కొరకు మట్టి నమూనాలు ఏవిధంగా సేకరించాలి, భూసార పరీక్షల వలన లాభాలు గురించి తెలియజేశారు. అనంతరం శివకోడు గ్రామములో రైతు మండా లక్ష్మణస్వామి వ్యవసాయ క్షేత్రంలో మట్టి నమూనాలు సేకరించుట గూర్చి శిక్షణ ఇచ్చారు.

180 మందికి ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు మండలం శివకోటి కోనవారి గ్రూపులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గురువారం ది శివకోడు జైభీమ్ యూత్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫింక్ హర్ట్స్ ఫౌండేషన్, విజయ హాస్పిటల్ పౌండర్ డాక్టర్ రాపాక రమేష్ బాబు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది 180 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శ్రీనేత్ర వైద్యాలయం వారిచే ఏర్పాటు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శివకోటి గ్రామ సర్పంచ్ నక్కా రామారావు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరాన్ని రాజోలు తహసీల్దారు బి. మురళీ ముక్తేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడంలో జైభీమ్ యూత్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో 18 సంఘాల అధ్యక్షుడు కోన ఆనందరాజు, కసుకుర్తి త్రినాథ స్వామి, మెరుగుమువ్వల ప్రసాద్, పినిశెట్టి బుజ్జి, మెకల ఏసుబాబు, కోన వరప్రసాద్, జైభీమ్ సంఘం అధ్యక్షుడు గెద్దం లోకేష్, కార్యదర్శి కోన రమేష్, కోన సుదర్శన, కుసుమ రాజేష్, కలిగితి చంద్ర శేఖర్, కలిగితి రాజు తదితరులు పాల్గొన్నారు.

వీరేశ్వరస్వామిని దర్శించుకున్న సీఐ

విశాలాంధ్ర - ముమ్మిడివరం/ఐపోలవరం/మురమళ్ల: నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారిని ముమ్మిడివరం సిఐ కొండయ్య దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత వీరికి ఆలయ అర్చకులు యనమండ్ర తేజ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్శనం అందించారు. ఆలయ పర్యవేక్షణధికారి బి. వీరభద్రరావు శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేశారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం వల్లూరు గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమాన్ని జనసేన పార్టీ ఉంగుటూరు నియోజవర్గ ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజు నిర్వహించారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని గెలిపించాలని కోరారు. నిస్వార్థంగా సేవ చేసేది పవన్ కళ్యాణ్ మాత్రమేనని అన్నారు. తన సొంత డబ్బుని చనిపోయిన పేద రైతుల కుటుంబాలకు ఇచ్చి ఆదుకుంటున్నారని అన్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ప్రజా సమస్యలపై పోరాటానికి జనసేన ఎప్పుడు ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి జి రత్తయ్య, వీర మహిళలు అంబటి మాధవి, నిమ్మల మౌనిక, జనసేన నాయకులు తోట పవన్, తానేటి జోగేశ్వరరావు, పంది రాంబాబు, సూరత్తుల అయ్యప్ప, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండవీటి వీరభద్రరావు, దాసరి బాలు, కుడిపూడి దుర్గాప్రసాద్ ,ప్రధాన కార్యదర్శి కొప్పర్తి అయ్యప్ప, మీసాల రమేష్, జి దుర్గరాజు, కొండా దుర్గారావు, కవల శివరామకృష్ణ, కసిలంక కోటేశ్వరరావు ,హనుమంత రావు, కొండవీటి హనుమ, తదితరులు పాల్గొన్నారు.

16న గౌడ సంఘం ముఖ్యుల సమావేశం

విశాలాంధ్ర-ఏలూరు: గౌడ గర్జన మహాసభ జరగనున్న నేపథ్యంలో ఈ నెల 16న ఏలూరులోని ఆర్ఆర్ పేట కస్తూరి వారి వీధిలో గల నాలుగవ తరగతి ఉద్యోగుల అసోసియేషన్ భవనంలో గౌడ సంఘం ముఖ్య ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టి బొమ్మ రంగారావు తెలిపారు. గురువారం స్థానిక అశోక్ నగర్ లో గల దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి క్యాంపు కార్యాలయంలో గౌడ ప్రతినిధులు అబ్బయ్య చౌదరిని కలిసి గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం నిమిత్తం విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ ప్రతినిధి బృందంలో కాగిత అచ్యుత పూలే, మేకా లక్ష్మణరావు, పి పి ఎస్ చంద్ర రావు, బెజవాడ నరసింహం, పి పి ఎస్ గిరిబాబు, బైగాని తేజ, పంది రాజా తదితరులు ఉన్నారు.

ఎస్‌ఎ పేట గ్రామ పాఠశాలలో అంబేద్కర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: ఫౌండేషన్ ప్లస్ పాఠశాల, సింహాద్రి అప్పారావుపేటలో భారతరత్న బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యా యుడు మక్కె వేణుగోపాలరావు ఘనంగా నిర్వహించారు. అణగారిన, పీడిత వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోశారని తెలిపారు. అంబేద్కర్ జ్ఞానానికి ప్రతీక అని ప్రతి ఒక్కరూ ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి ఎలీషా, ఎస్ పుష్ప రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న జనసేన ధర్మరాజు

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామానికి చెందిన ఆళ్లకృష్ణ మోహన్ కుమార్తె లలిత, ట్యానీ వివాహ వేడు కల్లో గురువారం పాల్గొని నూతన వధూవరు లను ఆశీర్వదించిన ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ పత్సమట్ల ధర్మరాజు, జనసేన నాయకులు వంగ రఘు, తోట పవన్, కందులపాటి సత్యనారాయణ, పంది రాంబాబు, తానేటి జోగేశ్వరరావు,జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు 17 మంది విద్యార్థులు గైర్హాజరు

విశాలాంధ్ర - కలిదిండి: 10 వ తరగతి పరీక్షలకు 17 మంది విద్యార్థులు గైర్ హాజర్ అయినట్లు మండల విద్యాశాఖ అధికారి కె. నరేష్ కుమార్ గురువారం తెలిపారు. మండలంలో 5 సెంటర్ లలో పదవ తరగతి పరీక్షా కేంద్రాల నందు 1069 మంది విద్యార్థులకు 1052 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని అన్నారు. ఆరుతెగలపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నలుగురు విద్యార్థులు, కోరుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు, కలిదిండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏ సెంటర్ నందు ఆరుగురు విద్యార్థులు, బి సెంటర్ నందు విద్యార్థులు ఇద్దరు విద్యార్థులు, భాస్కర రావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు గైర్ హాజర్ అయ్యారని తెలిపారు.

ముసునూరులో మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర -ముసునూరు: మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు నువ్వే జగన్ అంటూ గురువారం మండలంలోని ముసునూరు హరిజనవాడలో మాజీ సర్పంచ్ రేగుల గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ సిపి కార్యకర్తలు, గృహసారథులు, వాలంటీర్లు ,కన్వీనర్లు,వార్డు సభ్యులతో కలిసి మా నమ్మకం నువ్వే జగన్ మా భవిష్యత్తు నువ్వే జగన్ అంటూ ఇంటింటికి వెళ్లి సమస్యలు అడుగుతూ ఇంటికి స్టిక్కర్లు అంటించారు.

నేడు నూజివీడుకు చంద్రబాబు

విశాలాంధ్ర- ముసునూరు: శుక్రవారం నూజివీడులో జరగనున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర తెలుగుయువత ఆర్గనై జిం గ్ సేక్రటరీ గద్దే రఘుబాబు ముసునూరు మండల ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు ,అభి .మానులకు నూజివీడులో జరగనున్న ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఎన్టీఆర్ గృహాల బిల్లు చెల్లించని జగన్ సర్కార్

విశాలాంధ్ర - ఆత్రేయపురం : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలలో పేదల కలల సాకారం చేసి ఎన్టీఆర్ గృహాల పెండింగ్ బిల్లులను జగన్ సర్కార్ చెల్లించకపోవడం నిరంకుశ పాలనకు అద్దం పడుతుందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. మండలంలోని లొల్ల అంకంపాలెం గ్రామంలో గురువారం నిర్వహించిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోనే సుమారు 1400 కుటుంబాలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలిపారు. పెండింగ్ బిల్లులే చెల్లించని ముఖ్యమంత్రి జగన్ కొత్త గృహాల ఏం పూర్తి చేస్తారని ప్రశ్నించారు. ఈ నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గృహాలు చేతి వేళ్ళ మీద లెక్కపెట్టినన్ని మాత్రమే నిర్మించారని అన్నారు. ఇసుక లభ్యత లేక పేదలు ఇల్లు నిర్మించుకోవడం కష్టంగా వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరు నరసింహారావు, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, సర్పంచ్ ముత్యబత్తుల రాజు, నాయకులు కుదప కృష్ణమూర్తి, పాలంగి రవిచంద్ర, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జి, బూత్ ఇన్‌చార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేసిన అభివృద్ధిని చెప్పడానికే గడపగడపకు

విశాలాంధ్ర - కాట్రేనికోన : ఇప్పటివరకు ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించి, మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరించడమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉద్దేశమని ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. కాట్రేనికోన పంచాయతి సచివాలయం-2 వెట్లపాలెం, రామస్వామి తోట, బత్తిన సుబ్బారావు కాలనీలలో మూడో రోజు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటా వెళ్లి ప్రజలను పలకరించారు. ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి పనులను వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ పాలెపు లక్ష్మీ ధర్మారావు, జెడ్పీటీసీ నేల కిషోర్ కుమార్, స్థానిక సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, మండల కన్వీనర్ నల్లా నరసింహ మూర్తి, వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరరావు, కుండలేశ్వరం ఎంపీటీసీ అక్కల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలు ప్రశాంతం

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు మండలంలో గురువారం ఐదో రోజు సైన్స్ పరీక్ష మూడు సెంటర్లో పదో తరగతి పరీక్షలకు 476 మంది విద్యార్థులకు గాను 460 మంది విద్యార్థులు హాజరైనట్లు 16 మంది విద్యార్థులు గైరా హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి వి. ఖాదర్ బాబు తెలిపారు. చాగల్లు జిల్లా పరిషత్ 195 విద్యార్థుల గాను 2 గైర్హాజరు అన్నట్లు 193 మంది హాజరైనట్లు మార్కొండపాడు సెంటర్లో 126మంది విద్యార్థులకు గాను 120 హాజరై 6 విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఊన గట్ల సెంటర్లో 155 విద్యార్థులకు 147 మంది హాజరైనట్లు 8 గైర్హాజరు అయినట్లు ఆయన తెలిపారు.

సర్వేరాళ్ళపై పర్యవేక్షణ

విశాలాంధ్ర-దేవరపల్లి: జగనన్న భూమి హక్కు కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు ఆర్డీవో ఎస్ మల్లిబాబు దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో సర్వే రాళ్లు నాటే కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మల్లిబాబు మాట్లాడుతూ కొవ్వూరు రెవిన్యూ డివిజన్లో 9 మండలాల్లో రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు ప్రతి రైతు విధిగా తమ వ్యవసాయ క్షేత్రానికి వచ్చి దగ్గర ఉండి సర్వే రాళ్లు వేయించుకోవాలని కోరారు సరిహద్దు వివాదాలు రాకుండా ప్రభుత్వమే ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. కొవ్వూరు రెవెన్యూ డివిజన్లో 8182 సర్వే రాళ్లు వేయవలసి ఉండగా ఇప్పటివరకు 8405 రాళ్లు వేసినట్టు తెలిపారు. మిగిలినవి వెంటనే వేయాలని సర్వే సిబ్బందిని ఆదేశించారు. 11 గ్రామాలలో రీ సర్వే పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ కె.వి రామకృష్ణ, సర్వేయర్ వి. కృష్ణ కుమార్, ఆర్ ఐ వెంకటేశ్వరరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

రాష్ట్ర తెదేపా అధ్యక్షుడిని కలిసిన కొవ్వూరు నాయకులు

విశాలాంధ్ర - కొవ్వూరు : రాష్ట్ర తెదేపా అధ్యక్షుడ అచ్చెన్నాయుడు ను కొవ్వూరు ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమణి రామకృష్ణ పార్టీ పరిశీలకుడు గొర్రెల శ్రీధర్ కలిశారు. ఈ సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గం లోని పార్టీ పరిస్థితిని వివరించారు. ఓటర్ల జాబితాల పరిశీలన, పార్టీ సభ్యత్వాలు, రాష్ట్రానికి ఇదేం కర్మ అధ్యక్షుడు దాయన రామకృష్ణ ,కొవ్వూరు మండల అధ్యక్షుడు వట్టికూటి వెంకటేశ్వరరావు, తాళ్లపూడి మండల అధ్యక్షుడు నామన పరమేశ్ ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజవర్గ పార్టీ కార్యక్రమాలపై సమీక్షించారు. ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్, బూత్ హౌస్ మ్యాపింగ్ గురించి, సభ్యత్వాల గురించి, ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం గురించి సమీక్షించారు.

నగదు సాయం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా శంఖవరం మండలం జి కొత్తపల్లి గ్రామానికి చెందిన కురందాసు వెంకటరమణ, ప్రత్తిపాడు మండలం చింతలూరు గ్రామానికి చెందిన గదుల సూరిబాబు ఇటీవల అకాలంగా మరణించారు. ఈ సందర్భంగా కురందాసు, గదుల కుటుంబాలను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి అనంతరం ఆ కుటుంబాలకు నగదు సహాయం చేసిన ఉభయ గోదావరి జిల్లాల యాదవ్ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు,ప్రత్తిపాడు నియోజకవర్గం సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గొంప శివకుమార్ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. జి కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఈగల దేవుళ్ళు మాతృమూర్తి అకాలంగా మరణించిన కారణంగా దేవుళ్ళు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉభయగోదావరి జిల్లాల యాదవ్ హక్కుల పోరాట సమితి వైస్ ప్రెసిడెంట్ మరియు కిర్లంపూడి మండలం సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నైదాన రఘు, బీసీ నాయకులు బర్ల లోవరాజు, సారిపల్లి రమేష్, కోన గంగాధర్, ఇసరపు సురేష్, నక్క బాబ్జి, బొట్ట సతీష్, పల్లా రామకృష్ణ తదితరులు పరామర్శించారు.

బాలరాజు కుటుంబానికి చినరాజప్ప పరామర్శ

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మున్సిపాలిటీలో సుదీర్ఘ కాలం పాటు పనిచేసి విశ్రాంతి ఉద్యోగిగా ఉన్న సింగంపల్లి బాలరాజు ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందడంతో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప గురువారం సామర్లకోట సత్యనారాయణపురంలో ఉన్న బాలరాజు నివాసం వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చినరాజప్ప వెంట అడబాల కుమారస్వామి, కౌన్సిలర్ బలుసు వాసు, తెలుగుదేశం పార్టీ నాయకుడు పడాల వీరబాబు తదితరులు ఉన్నారు.

సమసమాజ స్థాపనకు టీడీపీ కృషి

విశాలాంధ్ర - గోపాలపురం : సమ సమాజ స్థాపన కోసమే తెలుగుదేశం పార్టీని స్థాపించిన మహోన్నత వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన గోపాలపురంలో టీడీపీకి చెందిన సీనియర్ నాయకుడు చలదవాడ ప్రసాదు ఇంటి ఆవరణలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకటరాజు అధ్యక్షతన బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రధాన కార్యదర్శి, గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకట్రాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఇమ్మణ్ణి రాజేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసంఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని తెలిపారు. .ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఉండవల్లి సుభాష్ చంద్రబోస్, నున్నవెంకట మోహనరావు, మేడ్జి రత్నాజీ, దేవరపల్లి, ద్వారకాతిరుమల మండ లాధ్యక్షులు ఆండ్రుఅనిల్, లంకా సత్తి పండు, వద్లమూడి రమేష్, జేష్ట శ్రీధర్, నందమూరి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు మహిళలు భారీగా పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి సిమెంటు అందజేత

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం గొల్లగూడెంలో గల భారతీయ వికలాంగులు వృద్ధాశ్రమానికి 100 బస్తాల సిమెంట్ ను దేవరపల్లి పావని ఎంటర్ప్రైజెస్ అధినేత బల్ల సూర్య చక్రం అందజేశారు సూర్య చక్రం కుమార్తె కుమారులు ఉమేష్ సత్య కుమార్, జితేష్ శ్రీ సూర్య జన్మదిన వేడుకలు వృద్ధాశ్రమంలో జరుపుకున్నారు. వృద్ధులకు. వికలాంగులకు పండ్లు. స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పావని ఎంటర్ప్రైజెస్ అధినేత సూర్యచక్రం మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆనందంగా ఉందని అన్నారు వంద బస్తాలు సిమెంట్ విరాళంగా ఇచ్చిన దాతలను ఆశ్రమం నిర్వాహ కుడు కాగిత భాస్కరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్ల వినోద్ కుమార్, కటకం శెట్టి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

పవర్ ప్లాంట్ ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర -కొవ్వూరు : సీతంపేట,విజ్జేశ్వరం వద్ద ఉన్న జి టి పి ఎస్ పవర్ ప్లాంట్ గత ఐదు నెలలుగా మూతపడింది ఉద్యోగస్తులు జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా యాజమాన్యం పట్టించుకోవడంలేదని కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అరిగెల అరుణ్ కుమారి విమర్శించారు. కుటుంబ సభ్యులతో సహా గేటు ముందు ప్రతిరోజు ధర్నా నిర్వహిస్తున్నారని, యాజమాన్యం వీరికి రావాల్సిన బకాయిలు చెల్లించక తీవ్ర ఇబ్బందులను గురిచేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వీరికి సంఘీభావంగా వీరి పోరాటానికి మద్దతుగా నిడదవోలు, కొవ్వూరు నియోజకవర్గం ఇన్‌చార్జిలు పెద్దిరెడ్డి సుబ్బారావు, అరిగెల అరుణ కుమారి ఆధ్వర్యంలో ఉద్యోగస్తులకు మద్దతుగా గురువారం ధర్నా నిర్వహించారు. తక్షణమే ఉద్యోగస్తులకు రావలసిన బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించాలని, అలా చెల్లించని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్రమైన ఉద్యమం చేపడతామని యాజమాన్యానికి హెచ్చరిక జారీ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాకా కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, రాష్ట్ర కోఆప్షన్ సభ్యులు అగర్వాల్ హిరాలాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం సాయిబాబా కొవ్వూరు పట్టణ అధ్యక్షులు గంధం బాబ్జి, ఉషారాణి మహమ్మద్ అన్వర్ ఖాన్ కాసిం, జిల్లా కార్యదర్శి పేచ్చేటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ వేసవిలో నీటి ఎద్దడి నివారణకు నగర పాలక సంస్థ చర్యలు చేపట్టాలని, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నగర సమితిల ఆధ్వర్యంలో గురువారం చలపల్లి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఎం.సాయికుమార్, సహాయ కార్యదర్శి ఏ.చందు, బి.సుధీర్, నగర నాయకులు ఇ.అయ్యప్ప, జగదీష్, ఎస్.కిషోర్, కె.శివ, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు చీకటి సైదారావు, నగర కార్యదర్శి బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కాళ్ల విజయ్, నాయకులు పాశం ఆంజనేయులు, లాల్ మోహన్, ఐ.ఆంజనేయులు, లంకే సాయి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్6 ప్రమాణాల కోసం ఉత్పత్తి శ్రేణిని ఆధునీకరించిన ఇసుజు మోటర్స్

విశాలాంధ్ర-రాజమండ్రి: ఇసుజు మోటర్స్ ఇండియా తమ మొత్తం శ్రేణి పికప్ వాహనాలు ఎస్‌యువీలను ఆధునీకరించడంతో పాటుగా నూతన బీఎస్ 6 ఫేజ్ 2 ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారిస్తుంది. తమ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను సమూలంగా ఆధునీకరించడంతో పాటుగా ఎంపిక చేసిన మోడల్స్‌కు నూతన ఫీచర్లను జోడించింది. ఈ ఉత్పత్తులు మెరుగైన శైలి, భద్రత, సౌకర్యం, సమర్థత మరియు ఉద్గార ప్రమాణాలను అందిస్తాయి. ఇసుజు డి మాక్స్ వి క్రాస్ జెడ్ ఫోర్ ఎక్స్ టూ ఏ టీ వేరియంట్ ఇప్పుడు తమ శైలిని మరింతగా పెంచుకుంది. ప్రకాశవంతమైన నూతన రంగు వెలెన్సియా ఆరెంజ్‌ను వ్యక్తిగత వాహన శ్రేణి కలర్ ప్యాలెట్‌కు జోడించారు.ఇసుజు డీ మ్యాక్స్ రెగ్యులర్ క్యాబ్ మరియు ఎస్ క్యాబ్ మోడల్స్‌లో (యాక్టివ్ సెలెక్టివ్ క్యాటలిస్ట్ రిడక్షన్) ఉంది. దీనిని ఆఫ్టర్ ట్రీట్‌మెంట్ డివైజెస్ సెట్‌కు జోడించారు. దీనిలో ఎల్ ఎన్ టీ కూడా ఉంటాయి. ఇవి ప్రభావవంతంగా ఉద్గార వాయువులు మరియు పార్టిక్యులేట్ మ్యాటర్ (పీఎం)ను నిర్వహిస్తాయి. ఇసుజు డీ మ్యాక్స్ రెగ్యులర్ క్యాబ్ మరియు ఎస్ క్యాబ్ మాత్రమే ఈ విభాగంలో ఎలక్ట్రానికల్ నియంత్రించబడిన హాట్ మరియు కోల్డ్ ఈజీఆర్ (ఎగ్జాస్ట్ గ్యాస్ రీసర్క్యులేషన్)ను ఆప్టిమల్ ట్రీట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కోసం కలిగిన వాహనాలుగా నిలిచాయని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

జనసేన ఆధ్వర్యంలో ఘనంగా అంబేడ్కర్ జయంతి

విశాలాంధ్ర - అమలాపురం : భారత రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని అమలాపురం జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జనసేన పార్టీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు డి.యం.ఆర్.శేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలాంకృతం చేసి, వందన గీతం పాడి జయంతి వేడుకలను ప్రారంభించారు. అనంతరం కేకుని కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను అధ్యక్షత వహించగా, సభా నిర్వహణ దళిత ఉద్యమ నేత ఇసుకపట్ల రఘుబాబు చేపట్టారు. అంబేడ్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకు వెళ్తూ సమాజ సేవలో భాగమైన దళిత నాయకులు డిబి లోక్‌కి, మోకాటి నాగేశ్వర రావుకి, యస్‌యస్‌ఆర్ భూపతికి, అమలదాసు బాబురావుకి, పుణ్యమంతుల రజనీకి దుశ్శాలువాతో సత్కరించి, డా బిఆర్ అంబేడ్కర్ జీవితకాల పురస్కారాన్ని ముఖ్య అతిథి డియంఆర్ శేఖర్ చేతుల మీదుగా అందించారు. అనంతరం డియంఆర్ శేఖర్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను గౌరవిస్తూ రాజకీయ పార్టీని నడుపుతున్న అతి కొద్దిమంది నాయకుల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వేంకటేశ్వర రావు, గౌరవ అతిథులుగా 4వ వార్డు కౌన్సిలర్ పడాల శ్రీదేవి విచ్చేశారు.

చంద్రబాబు సభకు భారీగా తరలి వచ్చిన మహిళలు

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు గుడివాడలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి గురువారం ఉమ్మడి కృష్ణజిల్లాలో 2వ రోజు గురువారం కార్యక్రమా నికి గుడివాడలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గుడివాడలోని పామర్రురోడ్డు నుండి ఏలూరు రోడ్డు వరకు రోడ్లన్నీ పసుపు జెండాలు, తోరణాలతో మునిగిపోయాయి. గుడివాడ నియోజవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు, టిడిపి నాయకుడు ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాములు చంద్రబాబు సభను జయప్రదం చేసేందుకు జనసమీకరణను అధిక సంఖ్యలో పాల్గొనేలా చేశారు. యువత బైకు ర్యాలీ, డిజెలతో పట్టణమంతా మారుమోగాయి. స్థానిక నెహ్రూచౌక్‌లో అత్యధిక సంఖ్యలో మహిళాలు చంద్రబాబు కోసం బారులు తీరారు.

దేశ నిర్మాణంలో యువతదే కీలకపాత్ర

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దేశ నిర్మాణంలో యువతదే కీలకపాత్రఅని, కొత్త భారతావనిని నిర్మించడంలో తమవంతు కృషిని, నిజాయితీగా, అత్యంత అంకితభావం తో తమ విధులను నిర్వర్తించేలా కొత్తగా ఉద్యోగాలు పొందిన వారు కృషి చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి కోరారు.రోజ్‌గార్ మేళా-మెగా జాబ్ మేళా యొక్క 4వ విడతను గురువారం డివిజనల్ రైల్వే ఆడిటోరియంలో నిర్వహించారు.ఈ వెంట్‌లో 258 మందికి కొత్త రిక్రూట్‌మెంట్ లెటర్‌లు అందజేశారు. ముందుగా కేంద్రమంత్రి తో కలసి డివిజనల్ మేనేజర్ శివేంద్ర మోహన్, నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి వేదికపైకి చేరుకుని రోజ్‌గార్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ముందుగా ప్రధాని మోదీ రోజ్‌గార్ మేళాను ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 71000 మంది అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ లెటర్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ కొత్తగా ఎంపికైన కేంద్ర ప్రభుత్వ నియామకాలను అభినందించారు. అవకాశం పొందిన వారి జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించినం దుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. 10 లక్షల మంది నిరుద్యోగ యువతను వివిధ ప్రభుత్వ రంగాలలో మిషన్ మోడ్‌లో నమోదు చేయడమే మా ప్రభుత్వం యొక్క ప్రధాన ప్రాధాన్యత అన్నారు. గ్రూప్-సి,డి పోస్టులలో రిక్రూట్‌మెంట్ కోసం ఇంటర్వ్యూలు నిర్వహించటంలేదన్నారు. యువత కేవలం ఉద్యోగంగా పరిగణించకుండా మన దేశాల తోటి పౌరులకు సేవ చేసే అవకాశంగా భావించాలని సూచించారు.దేశంలో ప్రభుత్వ సేవ చేయడానికి నిబద్ధతతో 'కర్తవ్య పథాన్ని' గుర్తుంచుకోవాలని యువతకు సూచించారు.అనంతరం వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలలో కొత్తగా రిక్రూట్ అయిన వారికి నియామక పత్రాలను అందించారు.డిఆర్ఎం శివేంద్ర మోహన్ మాట్లాడుతూ ఇలాంటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం విజయవాడ డివిజన్‌కు గర్వకారణమన్నారు. ఉజ్వల మైన, సుసంపన్నమైన భవిష్యత్తు కోసం నియమితులైన వారిని అభినందించారు. రైల్వేలు, పోస్టులు, టెలికమ్యూనికేషన్స్, లేబర్ & ఎంప్లాయ్‌మెంట్ ఇతర విభాగాలకు చెందిన 258 కొత్త రిక్రూట్‌మెంట్‌లకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను అందజేయనున్నట్లు తెలిపారు. రోజ్‌గార్ మేళా యువతకు శ్రేయస్సు-అభివృద్ధి యుగానికి నాంది పలుకుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎమ్ ఎమ్. శ్రీకాంత్(ఆపరేషన్స్) ఇతర కేంద్ర,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాష ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల ఎలక్టోరల్ రోల్ అధికారులను (ఈఆర్వోలను) ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల అధికారి ఎంకే మీనా గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితాలలో మార్పులు చేర్పులు, ఓటర్లకు ఫోటో గుర్తింపు కార్డులు ముద్రణ, పంపిణీ, ఎన్నికల పిటిషన్ల పరిష్కారం, ఓటర్ల జాబితాలపై క్లైములు అభ్యంతరాలు వాటి పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ బంగ్లా నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లాలో 2023 ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం తుది జాబితా ప్రకారం 14,61,634 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో కొత్తగా నమోదైన ఓటర్లకు సంబంధించి 38 వేల ఫోటో గుర్తింపు కార్డులు ముద్రించి పంపిణీ చేసినట్లు తెలిపారు .వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ. ఎం వెంకటేశ్వర్లు, వివిధ అసెంబ్లీ నియోజక వర్గాలకు ఈఆర్వో లుగా ఉన్న ఆర్డీవోలు పద్మావతి, ఐ కిషోర్, డీఎస్ఓ పార్వతి, ముడ విసి రాజ్యలక్ష్మి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ విభాగం సూపర్నెంట్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.